అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఇన్‌చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పిలుపు
- ఘనంగా గణతంత్ర వేడుకలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు
- పలువురికి ప్రశంసాపత్రాలు



జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

(రాయచోటి-ఆంధ్రజ్యోతి): అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి బాటలు వేయాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రం రాయచోటి పోలీసు పెరేడ్ గ్రౌండులో శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులతో పాటు.. పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం పలువురు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పలు ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు ఆహూతులను అలరించాయి. ప్రజలకు సేవలు అందించంలో విశేష ప్రతిభ కనబర్చిన పలువురు అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కలెక్టర్ హోదాలో (పూర్తి అదనపు బాధ్యతలు) అన్నమయ్య జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ సారథ్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

ఈ ఏడాది జిల్లాలో జిల్లా సాధారణ వార్షిక వర్షపాతం 743.8 మి.మీలు. కాగా, ఇప్పటి వరకు 476.5 మి.మీ వర్షపాతం నమోదు కాగా, 35.9 శాతం లోటు వర్షపాతం నమోదైందన్నారు. జీఎన్‌ఎస్‌ఎస్ నుంచి హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్, రామాపురం, ఝురికోన, వెలిగల్లు ప్రాజెక్టు, కలిబండ, బెస్తపల్లి లిఫ్ట్ స్కీమ్‌లకు రూ.5,427 కోట్లతో పరిపాలన అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. గతంలో అతి భారీ వర్షాలకు మట్టికట్టలు కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టుకు రూ.788 కోట్లు, పింఛా ప్రాజెక్టుకు రూ.84 కోట్లు ప్రాజెక్టుల పునఃనిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరయ్యాయన్నారు.

వైఎస్ఆర్ రైతు భరోసా పథకంలో పెట్టుబడి సాయంగా 2 లక్షల 6 వేల మంది రైతు ఖాతాలకు రూ.154 కోట్లు, పీఎం కిసాన్ పథకంలో రెండు లక్షల 4 వేల మంది రైతు ఖాతాలకు రూ.81 కోట్లను జమ చేశారు. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా కింద వివిధ రకాల పంటలకు సంబంధించి 49 వేల మంది రైతులకు రూ.9.89 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశారు. ఆర్‌బీకేల ద్వారా పంటల బీమా, పంట నష్టపరిహారం, పంటల కొనుగోలు, సున్నా వడ్డీ పథకాల అమలు కొరకు జిల్లాలో ఈ క్రాప్ నమోదు చేశామన్నారు. 2023 ఖరీఫ్‌లో సాగైన మొత్తం 2 లక్షల 4 వేల ఎకరాలను, 2023-24 రబీ సీజన్‌లో ఇప్పటి వరకు సాగైన 28,414 ఎకరాలను ఈ క్రాప్ చేశారు. వర్షాభావ పరిస్థితి, కరువు వల్ల ఎండిపోయి పంటలు నష్టపోయిన 28 వేల మంది రైతులకు రూ.26 కోట్లకు, డిసెంబరు 2023లో మిచౌంగ్ తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులకు 0.64 కోట్ల రూపాయల నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపించామని తెలిపారు. 2023-24 వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో 161 గ్రూపులకు 4 కోట్ల సబ్సిడీతో 100 ట్రాక్టర్లు, 370 పరికరాలు సరఫరా చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున రాయచోటి, మదనపల్లె, తంబళ్లపల్లె, రాజంపేట, రైల్వేకోడూరులో డాక్టర్ వైఎస్ఆర్ అగ్రిటెస్టింట్ ల్యాబ్స్ ఏర్పాటు చేశామని వివరించారు.

జగనన్న పాలవెల్లువ ద్వారా పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సీఎం ఈ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నారని, జిల్లాలో 423 ఏఎంసీయూ లీటర్ల పాల సేకరణ జరుగుతోందన్నారు. పాల సేకరణలో రాష్ట్రంలోనే. జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల 1న తెల్లవారుజామునే వలంటీర్ల ద్వారా ఇంటి వద్దనే పెన్షన్లను చెల్లిస్తోందని, ప్రస్తుతం పెన్షన్ రూ.3 వేలకు పెంచినట్లు తెలిపారు. 2024 జనవరి 1న రెండు లక్షల 26 వేల 790 మంది పింఛనుదారులకు రూ.67.31 కోట్లు అందజేశామన్నారు. వైఎస్ఆర్ చేయూతతో మహిళల ఆర్థిక పరిపుష్టికి అనేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇక వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో 24,931 స్వయం సహాయక సంఘాలకు నాలుగు విడతలలో రూ.494 కోట్లు వారి ఖాతాల్లో జమచేశాము. వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం ద్వారా ఇప్పటి వరకు 25,240 సంఘాలకు రూ.187 కోట్ల 83 లక్షలు మహిళల ఖాతాల్లో జమ చేశాము.

వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా గుర్తించిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో 3257 రకాల వ్యాధులకు ఉచితంగా ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని, ఈ వ్యాధులకయ్యే ఖర్చు రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు ప్రభుత్వం పెంచిందన్నారు. క్యాన్సర్ వ్యాధికి ఎంత ఖర్చు అయినా ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందించబడుతుందని తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు 55,608 మందికి శస్త్ర చికిత్సలకు గానూ రూ.113 కోట్ల 83 లక్షలను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అమ్మఒడి, విద్యార్థుల ఆహార భద్రతా, పౌష్టికాహార సదుపాయ కల్పనకు జగనన్న గోరుముద్ద, డిజిటల్ విప్లవం, పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్‌సీ విధానం అమలు, విద్యార్థులకు యూనిఫారాలు, బూట్లు, సాక్స్‌లు, పాఠ్య, నోటుపుస్తకాలు ఆంగ్ల డిక్షనరీలు, స్కూల్ బ్యాగులతో కూడిన ఉచిత జగనన్న విద్యాకానుక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. నాడు- నేడు కింద పాఠశాలలు, అంగన్వాడీలు, జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన తదితర పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.

నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు ద్వారా జిల్లాలో 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.1421 కోట్ల అంచనా వ్యయంతో 525 జగనన్న కాలనీ లేఅవుట్లలో అన్నిరకాల మౌలిక వసతులతో 78,935 గృహ నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇందులో 29,505 గృహ నిర్మాణాలు పూర్తి కాగా మిగిలినవి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ పథకం ద్వారా వివిధ పట్టణాల్లో మధ్య తరగతి కుటుంబాలకు ప్రణాళికాబద్ధంగా సరసరమైన ధరల్లో నివాస స్థలాలు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ రంగంలో జిల్లాలో 574 వ్యవసాయ ఫీడర్స్ ద్వారా ఒక లక్షా 29 వేల 300 మంది రైతుల వ్యవసాయ విద్యుత్ పంపు సెట్లకు ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను అందించామని, ఈ ఏడాది 10 వేల మంది రైతులకు సుమారు రూ.365 కోట్ల వ్యయంతో ఉచితంగా వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామన్నారు. జిల్లాలో పలుచోట్ల రూ.కోట్ల వ్యయంతో 132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు.

పారిశ్రామిక రంగం.. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.74.55 కోట్ల పెట్టుబడితో 3858 మందికి ఉపాధి కల్పిస్తూ 1,393 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను స్థాపించామని, ఈ ఏడాది 136 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ.8.53 కోట్లతో పారిశ్రామిక రాయితీ విడుదలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. 2023-24 సంవత్సరంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంలో భాగంగా 100 ఎంఎస్ఎంఈలకు రుణాల కల్పన లక్ష్యానికి గానూ 476 ఎంఎస్ఎంఈల యూనిట్లకు రుణాలను మంజూరు చేశామన్నారు. వీటితో పాటు జిల్లాలో అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.



జాగిలాల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్



సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్, ఎస్పీలు



పోలీసు వందనం స్వీకరిస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్, ఎస్పీ



సాంస్కృతిక కార్యక్రమాల్లో కేజీబీవీ విద్యార్థులు













శకటాలు ప్రదర్శిస్తున్న వ్యవసాయశాఖ.. నీటియాజమాన్య సంస్థ.. జిల్లా సర్వే, భూమి రికార్డుల శాఖ.. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంటు డిపార్టుమెంటు

రాజ్యాంగ పరిరక్షణలో సీఆర్పీఎఫ్ పాత్ర కీలకం



కలికిరి సీఆర్పీఎఫ్ ప్రాంగణంలో జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న డీఐజీ అనుపమ్ శర్మ

కలికిరి, జనవరి 26: రాజ్యాంగ పరిరక్షణలో సీఆర్పీఎఫ్ పాత్ర కీలకమని డీఐజీ అనుపమ్ శర్మ స్పష్టం చేశారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు కలిగించే తీవ్రవాదులు, వేర్పాటువాదుల నుంచి దేశాన్ని రక్షించే సత్తా సీఆర్పీఎఫ్‌కు వుందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలికిరి పాలెంకొండ వద్ద నెలకొల్పిన సీఆర్పీఎఫ్ సీఐఏటీ-3 (ఉగ్రవాద వ్యతిరేక, తీవ్రవాద నిరోధక శిక్షణశాల) ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో డీఐజీ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జవాన్లు, అధికారులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్లు నీరజ్‌కుమార్ పాండే, రాజేష్‌కుమార్, డిప్యూటీ కమాండెంట్లు ఎస్పీ నందన్‌వార్, అమరనాథ్ యాదవ్, కేవీ ప్రసాద్, అసిస్టెంట్ కమాండెంట్లు, ఇతర అధికారులు, జవాన్లు పాల్గొన్నారు.



కలికిరి సైనిక్ స్కూల్‌లో విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

ఇరువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ

రాయచోటిటౌన్/రాజంపేట, జనవరి 26: జిల్లాలో ఇరువురు మున్సిపల్ కమిషనర్లు బదిలీ అయ్యారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 92 మంది మున్సిపల్ కమిషనర్లకు స్థానచలనం కల్పించింది. ఈ నేపథ్యంలో రాయచోటి మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న గంగాప్రసాద్ తిరుపతి జిల్లాలోని సుళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. గతేడాది మే నెలలో రాయచోటి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ కమిషనర్‌గా వచ్చిన ఈయన గడిచిన 9 నెలల కాలంలో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేశారు. ఈ మేరకు ఆయన స్థానంలో గుంటూరు జిల్లా మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ సెక్రటరీగా పనిచేస్తున్న పి.శ్రీనివాసరావును మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. అదేవిధంగా రాజంపేట మున్సిపల్ కమిషనర్ జనార్ధన్‌రెడ్డిని తిరుపతి జిల్లా నాయుడుపేటకు బదిలీ చేశారు. ఎన్నికల సమయంలో డిప్యుటేషన్‌పై ఆయనను బదిలీ చేశారు. ఈయన స్థానంలో చింతలపూడి మున్సిపల్ కమిషనర్ రాంబాబును రాజంపేటకు నియమించారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.

వీవీకండ్రిక సర్పంచ్‌కు న్యూఢిల్లీలో అరుదైన గౌరవం

- కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డును అందుకున్న శ్రీరాంవినోద్



అవార్డును అందుకున్న సర్పంచ్ శ్రీరాం వినోద్

రైల్వేకోడూరు, జనవరి 26: మండలంలోని వీవీకండ్రిక పంచాయతీ.. ఆదర్శ ఉత్తమ పంచాయతీగా ఎంపికైన విషయం తెలిసిందే. న్యూఢిల్లీలో శుక్రవారం నిర్వహిం చిన గణతంత్ర ఉత్సవాలకు సర్పంచ్ శ్రీరాం వినోద్‌ను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసింది. ఈ వేడుకల్లో పా ల్గొన్న సర్పంచ్‌కు అరుదైన గౌరవం లభించినట్లు ఆయ న ఆంధ్రజ్యోతికి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అవార్డును అందుకోవడం హర్షించదగ్గ విషయమన్నా రు. ఉమ్మడి కడప జిల్లాలో తనకు ఈ అవార్డును ప్ర దానం చేశారని, పంచాయతీలో తాగునీటి అవసరాలను నూటికి నూరుశాతం అందించినట్లు తెలిపారు. పం చాయతీని ఇదే స్ఫూర్తితో ముందుకు నడిపిస్తామన్నారు. రాష్ట్ర అధికారులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొనడం ఒక అనుభూతిగా అనిపించిందని వివరించారు.



రాష్ట్ర అధికారులతో సర్పంచ్

చంద్రబాబు సభకు ఏర్పాట్లు పూర్తి

- నేడు పీలేరులో 'రా...కదిలిరా...!' కార్యక్రమం

పీలేరు, జనవరి 26: పీలేరులో శనివారం జరగనున్న టీడీపీ 'రా...కదిలిరా...!' బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. పార్లమెంటు సెగ్మెంట్ల వారీగా నిర్వహిస్తున్న ఆ కార్యక్రమంలో భాగంగా రాజంపేట పార్లమెంటు పరిధిలోని పీలేరులో జరగబోయే సభలో చంద్రబాబు నాయుడు ప్రజలనుద్దేశించి మాట్లాడనున్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రథమ సభ కావడంతో దీన్ని విజయవంతం చేసేందుకు అటు ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల టీడీపీ నాయకులు గత 15 రోజులుగా తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ సభకు సుమారు లక్ష మందిని సమీకరించడం ద్వారా చంద్రబాబు వద్ద తమ పరపతి చూపించుకోవాలన్న తపనతో రాజంపేట పార్లమెంటు పరిధిలోని పీలేరు, రాయచోటి, మదనపల్లె, తంబళ్లపల్లె, రైల్వేకోడూరు, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఇన్‌చార్జులు, టిక్కెట్లు ఆశావహులు ప్రయత్నిస్తుండడంతో ఈ సభపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందుకు తగ్గట్లుగా పీలేరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పీలేరు మండలం వేపులబైలు పంచాయతీలోని ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్కు సమీపంలో 7 ఎకరాల సువిశాల మైదానంలో సభా ప్రాంగణం ఏర్పాటు చేసి శుక్రవారం రాత్రికి ఏర్పాట్లు పూర్తి చేశారు. పీలేరులో సభ ఈ నెల 24న జరగాల్సి ఉన్నప్పటికీ అయోధ్యలో జరిగిన బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి చంద్రబాబు హాజరు కావాల్సి రావడంతో మూడు రోజులు ఆలస్యంగా జరుగుతోంది. రాజంపేట పార్లమెంటు పరిధిలోని పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె, రాయచోటి, రైల్వేకోడూరు, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు పీలేరుకు పొరుగునే ఉన్న పుంగనూరు నియోజకవర్గం నుంచి కూడా భారీగా జనసమీకరణ చేసేందుకు టీడీపీ నాయకులు ఏర్పాట్లు చేసుకున్నారు. అందులో భాగంగా పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల నుంచే సుమారు 50 వేల మందిని సభకు తరలించాలని వారు ప్రణాళికలు రూపొందించుకున్నారు. అందులో భాగంగా శుక్రవారం తుది దశకు చేరుకున్న పనులను నల్లారితో పాటు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, 'తుడా' మాజీ చైర్మన్ నరసింహయాదవ్ పరిశీలించారు. సభకు తమ అంచనాల కంటే ఎక్కువగా జనం వస్తారన్న నమ్మకంతో ఏర్పాట్లను పూర్తి చేశారు.

సెంటిమెంటుగా పీలేరు సభలు

పీలేరు సభలు టీడీపీకి సెంటిమెంటుగా మారాయి. గతేడాదిలో కేవలం మూడు నెలల వ్యవధిలో పీలేరులో జరిగిన చంద్రబాబునాయుడు, నారా లోకేశ్‌ల పర్యటనలు విజయవంతం కావడంతో ఈ సెంటిమెంటు బలపడింది. పీలేరు సబ్-జైలులో రిమాండులో ఉన్న చిత్తూరు జిల్లా రొంపిచెర్లకు చెందిన టీడీపీ మైనార్టీ యువకులను పరామర్శించేందుకు వస్తున్నట్లు చంద్రబాబు కేవలం ఒక్కరోజు ముందు స్థానిక నాయకులకు సమాచారం అందించి గత ఏడాది జనవరి 16న పీలేరుకు వచ్చారు. స్వల్ప వ్యవధిలోనూ చంద్రబాబు కోసం పీలేరుతో పాటు ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల నుంచి వేలాది మంది సామాన్య జనం, టీడీపీ శ్రేణులు పీలేరుకు తరలివచ్చారు. అదే విధంగా గతేడాది మార్చి 5న నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర పీలేరు నియోజకవర్గంలో విశేష ఆదరణ లభించింది. అప్పటి వరకు ఓ మోస్తరు జనంతో సాగిన పాదయాత్రకు పీలేరులో అపూర్వ స్వాగతం లభించడమే కాకుండా లోకేశ్ కోసం పీలేరు పట్టణంలో ఇసుకేస్తే రాలనంత జనం గుమిగూడారు. ఆ తరువాతనే పాదయాత్రకు ప్రజల్లో స్పందన కనిపించిందని, పీలేరులో ఏ కార్యక్రమం తలపెట్టినా బాగా సక్సెస్ అవుతుందన్న సెంటిమెంటుతో ఈ సారి చంద్రబాబు పీలేరును ఎంచుకున్నారని ఆ పార్టీ నాయకులు తెలిపారు.



హెలీప్యాడ్‌కు తుది మెరుగులు దిద్దుతున్న కార్మికులు

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నల్లారి

చంద్రబాబు సభను నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని గత నెల రోజులుగా సుడిగాలి పర్యటనలు చేస్తూ సభ విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేశారు. ఈ క్రమంలో తమ పరిధిలోని ప్రతి గ్రామం నుంచి సుమారు 300 మందిని సభకు తరలంచాలన్న పట్టుదలతో ఏర్పాట్లు చేసుకున్నారు. చంద్రబాబు సభ కోసం తరలివస్తున్న తెలుగు తమ్ముళ్లకు స్వాగతం పలికేందుకు ఏర్పాటైన బ్యానర్లు, స్వాగత తోరణాలతో పీలేరులోని ప్రధాన వీధులు, చంద్రబాబు సభ జరిగే మదనపల్లె మార్గం పసుపుమయమైంది. అయితే సభకు వచ్చే వారందరూ శనివారం ఉదయం 10 గంటలకల్లా సభాప్రాంగణంలోకి చేరుకోవాలని సూచించారు.

సిద్ధమవుతున్న ప్రధాన వేదిక



హెలీప్యాడ్ పనులను పరిశీలిస్తున్న నల్లారి కిశోర్, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి



75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య కలెక్టర్ (ఎఫ్ఏసీ) ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న జిల్లా అధికారులు



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డీఆర్‌వో సత్యనారాయణ; రామక్రిష్ణారెడ్డి, రాజంపేట ఆర్డీఓ; రంగస్వామి, రాయచోటి ఆర్డీఓ; కృష్ణనాయక్, సీపీఓ; మహబూబ్, జిల్లా ఖజానా శాఖ అధికారి; జనార్ధన్‌రెడ్డి, రాజంపేట మున్సిపల్ కమిషనర్; రఘురాం, సివిల్ సప్లయ్ అధికారి; గంగాప్రసాద్, మున్సిపల్ కమిషనర్, రాయచోటి; రవీంద్రబాబు, ఏడీ, హార్టికల్చర్; కొండయ్య, డీఎంఅండ్‌హెచ్‌ఓ; మునిస్వామి, జిల్లా రిజిస్ట్రార్; పురుషోత్తం, డీపీఆర్‌ఓ; సహదేవరెడ్డి, ఎస్‌ఈ, ఆర్‌అండ్‌బీ; నిర్మలాదేవి, సూపరింటెండెంట్, మెజిస్ట్రీయల్ సెక్షన్; శ్రావణి, సూపరింటెండెంట్, కోఆర్డినేషన్ సెక్షన్; కృష్ణమోహన్, సూపరింటెండెంట్, ఎలక్షన్ సెక్షన్

సత్యనారాయణ, ఇన్‌చార్జి పీడీ, డీఆర్‌డీఏ; చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఈ, ఏపీఎస్‌పీడీసీఎల్; జాకీర్‌హుస్సేన్, డీడీ, ఎస్సీ కార్పొరేషన్; శివయ్య, హౌసింగ్ పీడీ; కృష్ణమూర్తి, ఇరిగేషన్ ఎస్‌ఈ; భరత్‌కుమార్‌రెడ్డి, డీపీఆర్‌ఓ; శ్రీనివాసులురెడ్డి, ఇన్‌చార్జ్ ఏడీ, హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్; దివాకర్‌రెడ్డి, ఎస్‌ఈ, పంచాయతీరాజ్; వెంకటేశ్వర్‌రెడ్డి, ఎల్‌డీఎం; సెక్సీనా, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్; గురుప్రకాశ్‌రావు, డీసీఓ; ప్రసన్నకుమార్, ఎస్‌ఈ, ఆర్‌డబ్ల్యూఎస్; శ్రీనివాసులు, సివిల్ సప్లయ్ అధికారి; చంద్రనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి; మనోహర్‌రాజు, డీఎస్‌డబ్ల్యూఓఎస్; ఖలందర్, కలెక్టరేట్ సీసీ; శ్రీలత, డీఐఓ



జయరాజ్, ఏడీ, సర్వే అండ్ ల్యాండ్; ప్రభాకర్ పిళ్లై, ఏడీ, వెటర్నరీ; రాజశేఖర్‌రెడ్డి, ఏడీ, అగ్రికల్చర్; నాగభూషణం, ఏఓ, కలెక్టరేట్; శ్రీరాములునాయక్, తహసీల్దారు, చిన్నమండెం; నరసింహకుమార్, ఇన్‌చార్జ్ తహసీల్దారు, పుల్లంపేట; గురుస్వామి, సబ్ రిజిస్ట్రార్, రాయచోటి; విజయరావు ఎంపీడీవో ఓబులవారిపల్లె; లక్ష్మీనారాయణ టీచర్, నందలూరు; దర్బార్ ఏపీ కన్జ్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం; మడితాటి నరసింహారెడ్డి స్కౌట్స్ అండ్ గైడ్స్; సురేంద్రారెడ్డి ఏపీసీఆర్‌ఎఫ్; శేషఫణి, మున్సిపాలిటీ మేనేజరు, రాజంపేట

ఘనంగా గణతంత్ర దినోత్సవం

రాయచోటిటౌన్, జనవరి 26: రాయచోటి పట్టణంతో పాటు మండల పరిధిలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. రాయచోటి కోర్టులో జిల్లా ఐదవ అదనపు జడ్జి కృష్ణన్‌కుట్టి జాతీయ జెండాను ఆవిష్కరించారు. టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రమేశ్ కుమార్‌రెడ్డి జెండాను ఆవిష్కరించగా, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు షేక్. అల్లాబకష్ జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించి విద్యార్థులకు జాతీయ నాయకుల పోరాటాల గురించి వివరించడంతో పాటు మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే పట్టణంలోని అన్ని పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు.

సిద్దవటం: సిద్దవటం మండలం భాకరాపేట 11వ పోలీసు బెటాలియన్‌లో భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కమాండెంటు ఎస్.శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. అంకిత భావంతో విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. తదనంతరం చిన్న పిల్లలకు స్వీట్స్ ప్యాకెట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.ప్రభుకుమార్, అడిషనల్ కమాండెంటు కె.వెంకటరెడ్డి, డీఎస్పీ, అసిస్టెంట్ కమాండెంటు వి.కేశవరెడ్డి, అసిస్టెంట్ కమాండెంటు ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది, ఆఫీసు స్టాఫ్ పాల్గొన్నారు.

రైల్వేకోడూరు,: ఉద్యాన యూనివర్శిటీ, ఉద్యాన పరిశోధనా స్థానంతోపాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి వందనం చేశారు.

రాజంపేట: రాజంపేటలో గణతంత్ర దినోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జెడ్పీ చైర్మన్ ఆకే పాటి అమర్‌నాథరెడ్డి తన ఎస్టేట్‌లో, టీడీపీ నేత గంటా నరహరి తన క్యాంపు కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రామకృష్ణారెడ్డి, రాజంపేట బీజేపీ పార్లమెంటుఅధ్యక్షుడు సాయిలోకేష్ గుండాలపల్లెలో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్‌నాయుడు, విద్యుత్ కార్యాలయంలో ఆ శాఖ ఈఈ రాజశేఖర్‌రెడ్డి జాతీయ జెండాన ఎగురవేశారు మూడు నియోజకవర్గాల పరిధిలోని, అన్ని మండల కేంద్రాలు, గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ఆయా కార్యాలయాల అధికారులు, ఉపాధ్యాయులు జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులందజేశారు.



వైసీపీ హయాంలో వ్యవస్థలన్నీ అస్తవ్యస్తం

రాయచోటిటౌన్, జనవరి 26: రాష్ట్రంలోని వ్యవస్థలన్నింటినీ అస్తవ్యస్తం చేసిన పార్టీ వైసీపీ అని ,గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు తారస్థాయికి చేరాయని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేశ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో గణతంత్ర వేడుకల అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్నారు, 2024లో సంతోషంగా దిగిపోతానని అనడం దేనికీ సంకేతమో ప్రజలే ఒకసారి ఆలోచించాలన్నారు. రాష్ట్రాన్ని దోచుకొని దిగిపోతామంటే తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. ఇప్పటికే దాదాపు పది లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, అప్పు పుట్టకుంటే జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి కూడా లేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారన్నారు. గోడలకు రంగులు మాత్రమే వేసి విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశాడన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఏ ఒక్క సంక్షేమ పథకం ఇప్పుడు ఎక్కడా కనపడటం లేదన్నారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ విభాగం అధ్యక్షుడు అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా ముస్లిం మైనార్టీలపైన పెద్ద ఎత్తున దాడులు జరిగినా, ఈ చేతగాని ముఖ్యమంత్రి చూస్తూ ఉండిపోయాడన్నారు. రాష్ట్రంలో ఉన్న ముస్లిం మైనార్టీలందరూ తెలుగుదేశం పార్టీకి పెద్ద ఎత్తున మద్దతు పలుకుతూ.. దొంగల ముఠాను రాష్ట్రం నుంచి సాగనంపడానికి సమాయత్తమయ్యారన్నారు. రాయచోటి నియోజక వర్గ పరిశీలకుడు శివారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మల్లు నరసారెడ్డి, మండల అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రమేశ్‌కుమార్‌రెడ్డి

నాగోతు ఆధ్వర్యంలో మొబైల్‌వ్యాన్‌తో అన్నదానం

రాజంపేట టౌన్, జనవరి 26 : బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, వారి మిత్రబృందం ఆధ్వర్యంలో శుక్రవారం రాజంపేట పాత బస్టాండులో మొబైల్ వ్యాన్ ద్వారా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతంలో 200 మందికి పైగా అన్నదానం చేస్తామన్నారు. బీజేఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్ నాయుడు, దళిత మోర్చానేత ఎల్.ప్రభాకర్, శివరాజు, ఆదినారాయణ, మస్తాన్, ప్రభాకర్, లోకేష్‌రాజు, లక్ష్మీనారాయణచౌదరి, శ్రీనివాసులు, రమణ, రెడ్డయ్య, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న నాగోతు రమేష్‌నాయుడు, ఆయన మిత్రబృందం

టీడీపీ నేతలతో గంటా నరహరి చర్చలు

రాజంపేట, జవరి 26: రాజం పేట టీడీపీ నేత గంటా నరహరి కడప జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య కుమారుడు పసుపులేటి పవన్ కుమార్‌తో మంతనాలు జరిపారు. రాజంపేటలోని ఆయన కార్యాలయంలో రా.. కదలిరా సభకు జనసమీకరణపై చర్చించారు. కడపకు వెళ్లి టీడీపీ పొలిట్‌బ్యూరో స భ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డితో ఏకాంతంగా భేటీ అయ్యారు. మండల టీడీపీ అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్యనాయుడు, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, సిద్దవటం నాయకులు నాగమునిరెడ్డి, తెలుగు యువత నాయకులు పిడికిటి సంతోష్‌నాయుడు, ఆర్యవైశ్య సంఘ నాయకులు సునీల్, మైనారిటీ నాయకులు మస్తాన్ పాల్గొన్నారు.



గంటా నరహరితో హరిప్రసాద్, పవన్‌కుమార్

సుగవాసి సోదరులతో బెంగళూరు కార్యకర్తల భేటీ

రాయచోటిటౌన్, జనవరి26: రాయచోటి పట్టణం గాలివీడు మార్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం బెంగుళూరు టీడీపీ ఫోరం సభ్యులు, రాజంపేట పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, రాయచోటి నాయకుడు సుగవాసి ప్రసాద్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికలపై చర్చించారు. అనంతరం ప్రసాద్‌బాబు మాట్లాడుతూ పార్టీ పట్ల వారి అంకితభావం ఎందరికో స్ఫూర్తి అని, ఓటరు వెరిఫికేషన్‌లో వారి కృషి ఎనలేనిదన్నారు. త్వరలో మీ అందరినీ కలుస్తానని అన్నమయ్య జిల్లాలో అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరు టీడీపీ ఫోరం సభ్యులు వెంకటేష్, చంద్రశేఖర్, సునిల్‌కుమార్‌చౌదరి, గణేశ్‌రాజు, కౌశల్, పురుషో త్తంనాయుడు, రెడ్డెప్పరెడ్డి, నరసింహయ్య, సునీల్‌కుమార్, శివకుమార్‌నాయుడు, నాగేశ్వరరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సుగవాసి ప్రసాద్‌బాబును సన్మానిస్తున్న బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు

రా కదలిరా సభకు తరలిరండి: మండిపల్లి

సంబేపల్లె, జనవరి 26: అన్నమయ్య జిల్లా పీలేరులో శనివారం నిర్వహించే రా కదలిరా సభకు కార్యకర్తలు, నాయకులు విరివిగా తరలిరావాలని టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. సంబేపల్లెలోని టీటీడీ కల్యాణ మండపం ఎందురుగా ఉన్న స్థలానికి 7 గంటలకే తరలిరావాలని తెలియజేశారు. పీలేరు సభకు వచ్చే టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు టిఫిన్, భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం సంబేపల్లెలో భోజన ఏర్పాట్లు చేశామన్నారు. మాజీ సర్పంచ్‌లు నాగేశ్వర్ నాయుడు, వెంకట్రామిరెడ్డి, దుద్యాల విష్ణు, భయ్యారెడ్డి, దేవపట్ల ప్రతాప్, శేఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మాదం బసిరెడ్డి, మాదం కృష్ణారెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

చిట్వేలి : పీలేరులో రా కదలిరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు కె.కె.చౌదరి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

గాలివీడు: రా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి వెంకటశివారెడ్డి పిలుపునిచ్చారు. ఉదయం 7 గంటలకు బయలుదేరి 9 గంటలకు పీలేరుకు చేరుకోవాలని తెలిపారు.

సిద్దవటం: పీలేరులో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దవటం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు రాజేష్ నాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని మాధవరం గ్రామంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు బజాజ్ షోరూం అధినేత అయ్యప్పనాయుడు తదితరులు పాల్గొన్నారు.

'జగన్‌కు స్వస్తి చెప్పేందుకు సిద్ధంగా ప్రజలు'

రామాపురం, జనవరి 26: జగన్ ఒక్క అవకాశం పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన జగన్‌రెడ్డి, పేద ప్రజలను సంక్షేమం పేరుతో మభ్యపెట్టి సహజ వనరులను దోచుకున్నాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో శుక్రవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం రా కదలిరా కార్యక్రమ పోస్టులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అంజనారెడ్డి, వెంకట్రామిరెడ్డి, రేఖం ఆంజనేయులు, బ్రదర్స్ వెంకటసుబ్బారెడ్డి, చాన్‌బాషా, ఆంజనేయులురెడ్డి, చిన్నప్ప, కదిరప్పనాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలి

రాజంపేట, జనవరి 26 : రాజంపేటకు అన్యాయం చేసిన వైసీపీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిస్తేనే ప్రజలకు మనశ్శాంతి లభిస్తుందని, ఆరోజు దగ్గరపడిందని రాజంపేట టీడీపీ నియోజకవర్గ నేత మేడా విజయశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు పీలేరు సభకు 200 వాహనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

'రాష్ట్రంలో ఇక వైసీపీ కనిపించదు'

రైల్వేకోడూరు, జనవరి 26: జనసేన, టీడీపీ కలయికతో రాష్ట్రంలో వైసీపీ కనిపించకుండా పోతుందని జనసేన రాయలసీమ జోన్ ఎన్నికల కమిటీ కన్వీనర్ జోగినేని మణి తెలిపారు. శుక్రవారం పట్టణ జనసేన కార్యాలయంలో నూతనంగా పదవులు చేపట్టిన నాయకులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రైల్వేకోడూరులో టీడీపీ, జనసేన అభ్యర్థికి అత్యధిక మెజారిటీ వస్తుందన్నారు. జనసేన గల్ఫ్ కన్వీనర్ మర్రిరెడ్డయ్యరాయల్, డాక్టర్ టీం సభ్యులు శ్యాంకుమార్ తదితరులను జనసేన నాయకులు ఉత్తరాది శివకుమార్, ముత్యాల కిషోర్, సాయం శ్రీధర్, అంకిశెట్టి మణిల ఆధ్వర్యంలో సన్మానించారు. ప్రభాకర్, నగరిపాటి మహేష్, కొండేటి వెంకటరమణ, గిరిధర్; విశ్వనాథ్, సిరియాల శివకుమార్, కటికం నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచకాలకు చరమగీతం పాడాలి: యల్లటూరి

సుండుపల్లె, జనవరి 26: వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలని రాజంపేట నియోజకవర్గ జనసేన నేత యల్లటూరి శ్రీనివాసరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం సుండుపల్లె జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం 30 ఏళ్ల వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అరాచకాలు, అక్రమాలే లక్ష్యంగా వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు నాయకులు పెట్రేగిపోయారని విమర్శించారు. జనంలోకి జనసేన పేరుతో ఈ నెల 28వ తేదీ నుంచి రాజంపేట నియోజకవర్గంతో పాటు సుండుపల్లె మండలంలో అన్ని పల్లెల్లో పర్యటిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా జీ.రెడ్డివారిపల్లె, కావలిపల్లె వైసీపీకి చెందిన 20 కుటుంబాలు జనసేనలో చేరడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఒంటేరు రాజా, సలీం పాల్గొన్నారు.

ఏఆర్ గార్డు గది ప్రారంభం

రాయచోటిటౌన్, జనవరి26: అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నూతనంగా నిర్మించిన ఏఆర్ గార్డ్ గదిని శుక్రవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు ప్రారంభించారు. ఈ గది గార్డు డ్యూటీ చేసే ఏఆర్ పోలీసులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డాక్టర్ వీబీ రాజ్‌కమల్;ఏఆర్ డీఎస్పీ మహబూబ్‌బాషా, ఏఆర్ ఆర్ఐ అడ్మిన్ పెద్దయ్య, పీఎస్‌వో/హోంగార్డు ఇన్‌చార్జి ఆర్ఐ జావేద్, పోలీసు మోటారు వాహనాల అధికారి మహమ్మద్‌వలి, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక

రైల్వేకోడూరు, జనవరి 26: రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు రైల్వేకోడూరులోని బ్రిలియంట్ స్కూలు విద్యార్థులు ఎంపిక అయినట్లు అండర్-19 జిల్లా సెక్రెటరీ చమర్తి శారద తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గత నెలలో జిల్లా స్థాయి పోటీల్లో త్రివేణి, రమ్య, జ్యోషిత, వైష్ణవి, సుమ, నితీష్‌రాజు, గోపీచంద్ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 28 నుంచి 30 వరకు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరుగుతున్నట్లు వివరించారు. ఎంపికైన విద్యార్థులను బ్రిలియంట్ స్కూలు డైరెక్టర్ రాజశేఖర్, హెడ్మాస్టర్ మునిప్రసాద్ అభినందించారు.

హజరత్ భవనం ప్రారంభం

ఓబులవారిపల్లె, జనవరి 26: మండలంలోని ముక్కావారిపల్లె పంచాయతీ సంజీవపురంలో ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన హజరత్ బిల్డింగ్‌ను ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, కుమారుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి ప్రారంభించారు. సింగమాల రఘునాథరెడ్డి, సింగమాల విశ్వనాథ్‌రెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, షేక్ ఖాదర్‌బాషా, ముక్కావారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్, షేక్ బసుసు సాహెబ్, షేక్ మహమ్మద్‌గౌస్, షేక్ హసన్ షాబ్, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

500 పైగా వాహనాల్లో పీలేరుకు..

ఓబులవారిపల్లె, జనవరి 26 : ప్రముఖ పారిశ్రామిక వేత్త ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 పైగా వాహనాల్లో పీలేరులో నిర్వహించనున్న రా.. కదలిరా కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకు సంబంధించి రెండు రోజులుగా భారీ కసరత్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ముక్కా రూపానందరెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రైల్వేకోడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడిస్తామని తెలిపారు. ముక్కా సాయి వికాస్‌రెడ్డి, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ అరవ శ్రీధర్‌పాల్గొన్నారు.

100 మద్యం బాటిళ్లు స్వాధీనం

ఓబులవారిపల్లె, జనవరి26 : మండల పరిధిలోని కొర్లకుంట వద్ద అక్రమంగా తరలిస్తున్న 100 మద్యం సీసాలను శుక్రవారం స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ వల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఉపేంద్ర, నాగరాజు, వెంకటయ్యలు పాల్గొన్నారు.

నేడు ఆసరా చెక్కులు పంపిణీ

పెనగలూరు, జనవరి 26 : మండల పరిధిలోని డ్వాక్రా మహిళలకు శనివారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఆసరా చెక్కులు పంపిణీ చేయనున్నట్లు ఏరియా కో-ఆర్డినేటర్ నిరంజన్‌కుమార్, ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రాంగణం, ఎస్సీ బాయ్స్ హాస్టల్ ప్రాంగణంలో శుక్రవారం ఆదర్శ జూనియర్ కళాశాల విద్యార్థులు పండ్లమొక్కలు నాటారు. ఆదర్శ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సహజబ్లెస్సీ, ఎస్ఎస్ యూనిట్2 ప్రోగ్రాం ఆఫీసర్ గౌస్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా హరినాథ్

రైల్వేకోడూరు, జనవరి 26: ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా రైల్వేకోడూరుకు చెందిన చలపాటి హరినాథ్ శుక్రవారం గుంటూరులో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రజ్యోతితో ఫోన్‌లో మాట్లాడుతూ రాష్ట్రం లో ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పై పోరాటాలు చేస్తామన్నారు. రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, నాయకులు అంబికాకృష్ణ, గుంటూరు ఎమ్మెల్యే మద్దాల గిరి, చిన్ని రామసత్య నారాయణ, కాంతారావు, సుబ్బరాయుడు, పున్నయ్యశెట్టి, కనకరాజు, కన్నబాబు, జయంతి వెంకటేష్, జీవీఎస్ఎన్ సుబ్బారావు, పోతుల సురేష్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు

నందలూరు, జనవరి 26 : విద్యార్థులు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహి తస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి తెలిపారు. జాతీయ సేవా పథకం కింద శుక్రవారం స్పెషల్ క్యాంపులో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు క్రీడా మైదానంలో పిచ్చిమొక్కలను, రాళ్లను తొలగించి శుభ్రపరిచారు. క్రికెట్ క్రీడాకారులు, శివకోటి, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వలంటీర్ ఆత్మహత్య

రాయచోటిటౌన్, జనవరి 26: భార్య చనిపోయిందనే మనస్తాపంతో ఓ వలంటీర్ ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు.. వీరబల్లి మండలం సీతంపేటకు చెందిన వలంటీర్ మహమ్మద్(30) రాయచోటిలోని రాజులకాలనీలో నివాసం ఉంటున్నాడు. రెండేళ్ల క్రితం భార్య మృతిచెందింది. అప్పటి నుంచి మనస్తాపంతో ఉన్న వలంటీర్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో శుక్రవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

దుకాణంలో చోరీ

ఒంటిమిట్ట, జనవరి 26: దుకాణంలో దొంగలు పడి నగదు ,సరుకులు దోచుకెళ్లారు. పోలీసుల కథనం మేరకు కడప చెన్నై రహదారిలో రెంటాల హరికృష్ణ కిరాణా దుకాణం నడుపుతున్నాడు. కాగా, గురువారం రాత్రి ఆ దుకాణంలో దొంగలు పడి రూ.10 వేలు నగదు, 30 వేల విలువైన సరుకులు దోచుకెళ్లినట్లు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు సీఐ పురుషోత్తం రాజు తెలిపారు.

బ్లాక్ ప్లాంటేషన్ భూమి ఆక్రమణ యత్నాల అడ్డగింత

రాజంపేట, జనవరి26 : మండల పరిధిలోని తిరుమలరాజుపేట గ్రామ ప్రాంతంలోని సర్వేనెంబరు 407లో గల బ్లాక్ ప్లాంటేషన్ భూమిలో గురువారం సాయంత్రం ఆక్రమణదారులు బోరుబావి తవ్వుతుండగా అడ్డుకున్నట్లు సీపీఐ నాయకులు తెలిపారు. ఈ ప్రాంతంలో దళితులకు చెందిన భూములుండగా అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు దానిని కబ్జా చేసే ప్రయత్నంలో భాగంగా గురువారం సాయంత్రం బోరుబావి తవ్వుతుండటంతో, ఆర్డీవోకు ఫిర్యాదు చేసి పనులు నిలిపి వేయించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై విచారణ చేయాలని మండల సీపీఐ కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ, సహాయ కార్యదర్శి ఈరి లక్ష్మీనారాయణ, రేవూరి శంకరయ్య, పెనగలూరు మండల ఏఐటీయూసీ కార్యదర్శి ఈ.సుబ్బరాయుడు తదితరులు కోరారు.


TELUGU DESAM PARTY
తెలుగు జాతి స్వర్ణయుగం కోసం....
తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం...
స్వచ్ఛమైన ప్రజాపాలన కోసం...
తెలుగుదేశం - జనసేన పార్టీ నాయకులకు
కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులు
రా.. కదలి రా !! సభను జయప్రదం చేయండి !!
రా కదలి రా!
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
హృదయపూర్వక స్వాగత సుమాంజలి
మీ
శ్రీ రాటకొండ బాబురెడ్డి గారు
టి.డి.పి సీనియర్ నాయకులు, మదనపల్లి
వేదిక :
తేది : జనవరి 27, ఉదయం 9:30 గం॥లకు
పీలేరు - మదనపల్లి రోడ్డు APIIC ప్రక్కన,
వేపులబైలు గ్రామం, పీలేరు మండలం,
పీలేరు నియోజకవర్గం
మహాశక్తి
బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ
ఆర్. రంగారెడ్డి
మదనపల్లి నాయకులు
ఆర్ . హర్ష
తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి
ఆర్.విష్ణు
తెలుగుయువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్వేటినగరంలో 650 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. - కార్వేటినగరం

జెండా ప్రదర్శన



పులిచెర్ల మండలం మంగళంపేట ఉన్నత పాఠశాలఆధ్వర్యంలో విద్యార్థులు 300 అడుగుల జాతీయ జెండాను ఊరేగించారు. ఈ జెండా ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. - కల్లూరు



చిత్తూరులో ఏబీవీపీ బాగ్ కన్వీనర్ పవన్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 175 అడుగుల త్రివర్ణ పతాకాన్ని వివేకానందుడి విగ్రహం నుంచి గాంధీ విగ్రహం సర్కిల్ వరకు ప్రదర్శించారు. బీజేపీ నేత చిట్టిబాబు, ఏబీవీపీ నాయకులు గజేంద్ర, శ్రవంత్, మహేష్, గౌతమ్, విద్యార్థులు పాల్గొన్నారు. - చిత్తూరు (సెంట్రల్)

రూ.7 కోట్లకు బోర్డు తిప్పేసిన 'లిల్లీ'

● పుంగనూరు పోలీసులను ఆశ్రయించిన ఇన్వెస్టర్లు

● ప్రధాన ఏజెంట్‌పై చీటింగ్ కేసు

పుంగనూరు, జనవరి 26: మల్టీలెవల్ మార్కెటింగ్ పేరుతో పెట్టిన డబ్బుకు రెట్టింపు ఇస్తామని దాదాపు రూ.7 కోట్లు కట్టించుకున్న లిల్లీ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ పుంగనూరులో బోర్డు తిప్పేసింది. పదిరోజులుగా డబ్బులు పడకపోవడం, సరైన సమాధానం ఇవ్వకపోవడంతో శుక్రవారం కంపెనీ వద్దకెళ్లి పలువురు ఏజెంట్‌ను నిలదీశారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగు చూసింది. బాధితులు తెలిపిన ప్రకారం.. పుంగనూరు కొత్తఇండ్లులో ఐదు నెలల కిందట లిల్లీ లోన్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్ కంపెనీకి సంబంధించి ఎస్.



ఏజెంట్ నౌహీరా

నౌహీరా కార్యాలయం ప్రారంభించారు. సభ్యత్వ నమోదు, డబ్బు కట్టుకునేందుకు సిబ్బందిని నియమించారు. ఒక వ్యక్తి రోజుకు రూ.543 చెల్లిస్తే రెట్టింపు అవుతుందని తెలిపారు. ప్రతి ఏజెంట్ 20మంది సభ్యులను చేర్పించి డబ్బులు డిపాజిట్ చేయిస్తే వారికి కమీషనుతో పాటు ప్రతి నెలా రూ.1000 వేతనం ఉంటుందని పేర్కొన్నారు. దీంతో ఏజెంట్లు తామూ డబ్బు కట్టి.. సభ్యులనూ చేర్పించారు. ఇలా పుంగనూరు, మదనపల్లె, సోమల, చౌడేపల్లె, పలమనేరు, చిత్తూరు, తిరుపతి తదితర ప్రాంతాలకు చెందిన వారి నుంచి భారీగా సభ్యత్వం చేయించారు. డబ్బు కట్టిన వారికి మొదట్లో నమ్మకం కోసం కంపెనీ డబ్బులు వేయడంతో చాలా మంది నమ్మారు. పలువురు మహిళలు, ఉద్యోగులు, వ్యాపారులు, డ్వాక్రాసంఘాల మహిళలు సభ్యత్వాలు తీసుకుని డిపాజిట్లు చేశారు. ఇలా పుంగనూరు ప్రాంతంలోనే దాదాపు మూడు వేలమంది చేరినట్లు తెలిసింది. ఒక్కో ఏజెంట్ 20 మంది నుంచి 300 మందిని చేర్పించినట్లు సమాచారం. కంపెనీ వారు ఊరుపేరు లేకుండా ఏజెంట్లకు సర్టిఫికెట్ ఆఫ్ పార్టిసిపేషన్ అంటూ పత్రాలు ఇచ్చారు. రూ.1000 నుంచి దాదాపు రూ.10లక్షలు కూడా ఇందులో చెల్లించిన వారు చాలా మంది ఉన్నారు. లిల్లీ యాప్ ప్రధాన కార్యాలయం హరియాణాలో ఉన్నట్లు చెప్పారు. దాదాపు రూ.7 కోట్లకుపైగానే కంపెనీకి చెల్లించి ఉంటారని చెబుతున్నారు.



ఏజెంట్లకు అందజేసిన సర్టిఫికెట్

పది రోజులుగా అందని డబ్బులు

లిల్లీయాప్‌లో డిపాజిట్ చేసిన వారికి 10 రోజులుగా కంపెనీ ఎలాంటి డబ్బులు చెల్లించలేదు. వాట్సప్ గ్రూపులో సమాధానాలు ఇవ్వకపోవడం, యాప్ పనిచేయలేదు. దీంతో డబ్బులు చెల్లించిన వారు ప్రతి రోజూ పుంగనూరులోని ఆఫీసుకు వచ్చి విచారించేవారు. ఇలా శుక్రవారం పలువురు వచ్చి ప్రథమ ఏజెంట్ నౌహీరాను విచారించగా తనకే డబ్బురావాలని, కంపెనీ వారు స్పందించలేదని, తనకు సంబంధంలేదని చెప్పారు. దీంతో బాధితులు గొడవ చేసి ఈవిషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లడంతో నౌహీరాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.


ఏజెంట్‌పై చీటింగ్ కేసు

కొత్తఇండ్లులోని లిల్లీ యాప్ కంపెనీ తమను మోసం చేసిందని పుంగనూరుకు చెందిన నవాజ్‌అలీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రధాన ఏజెంట్ నౌహీరాపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ రాఘవరెడ్డి శుక్రవారం రాత్రి మీడియాకు తెలిపారు. నవాజ్‌అలీ, ఆయన కుటుంబీకులు 20 మంది రూ.6.79 లక్షలు చెల్లించగా ఇప్పటి వరకు రూ.2.73 లక్షలు వచ్చిందని, మిగిలిన రూ.4.06 లక్షలు రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు ఈ వ్యవహారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో ఇతర ప్రాంతాల నుంచీ బాధితులు ఫిర్యాదులు చేస్తున్నారని, ఎంత మంది చెల్లించారు, ఎంతకట్టారు తదితర విషయాలపై దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

ఓటర్ల తుది జాబితాలోనూ అవే తప్పులు

కల్లూరు, జనవరి 26: ముసాయిదా ఓటర్ల జాబితాలో దొర్లిన లోపాలను సరిదిద్దుతామని అధికారులు చెప్పారు. కానీ, తుది జాబితాలోనూ అవే తప్పులు దొర్లాయి. పులిచెర్ల మండలం పాళెం, వెంకటదాసరపల్లి, దేవళంపేట పంచాయతీల్లోని ఓటర్ల జాబితాలో వెలుగు చూస్తున్న తప్పులే దీనికి నిదర్శనం. ఫారం-7 దరఖాస్తులు ఇచ్చినా స్థానికేతరుల పేర్లు యథాజాబితాలో తప్పులుగా దర్శనమిస్తున్నారు.


రెండు జిల్లాల్లోనూ ఓటర్లు



అన్నమయ్య, చిత్తూరు జిల్లాలో ఓటర్లుగా ఉన్న స్వరూపారాణి, రోజారాణి

పులిచెర్ల మండలం వెంకటదాసరపల్లి పంచాయతీలోని 230 పోలింగ్ స్టేషన్‌లోని ఓటర్ల జాబితాలో సీరియల్ నెంబర్ 144 నిరంజన్‌రెడ్డి, 141 రోజారాణి, 143 స్వరూపారాణికి.. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం దొడ్డిపల్లి మజారా కాకులారంపల్లి పెద్ద గాండ్లపల్లిలోసీరియల్ నెంబరు 216, 237, 234 సీరియల్ నెంబర్లలో ఓటర్లుగా ఉన్నారు. వీరు అనేక ఏళ్ల కిందట పీలేరు మండలానికి వలస వెళ్లినా వారి పేర్లు తొలగించలేదు. ఇదే పంచాయతీ పోలింగ్‌స్టేషన్ 230లో చిన్న రెడ్డెప్ప పేరు హిందీలో ఉంది.


పదేళ్ల కిందటే అత్తారింటికి వెళ్లినా..



గౌతమికి పదేళ్ల క్రితం పెళ్లయినా తొలగని ఓటు

పాళెం పంచాయతీ కొంగరవారిపల్లికి చెందిన గుమ్మడి రామకృష్ణమనాయుడు కుమార్తె గౌతమికి పదేళ్ల క్రితం వివాహమైంది. అత్తారింటికి వెళ్లారు. దీంతో తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం గోవర్ధనగిరి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 186లో సీరియల్ నెంబర్ 108 ఏనుగు రోహిణిప్రసాద్ చౌదరి భార్య ఏనుగు గౌతమిగా జాబితాలో ఉంది. ఇక్కడా పాళెం పంచాయతీ 241 పోలింగ్‌స్టేషన్‌లో సీరియల్ నెంబర్ 24లో గుమ్మడి గౌతమిగానే పేరు ఉంది. ఇక, 1095 సీరియల్ నెంబరులోని ఓటరు ఈశ్వరి పదేళ్ల క్రితం తిరుపతికి వెళ్లిపోయినా అధికారులు ఈపేరు తొలగించలేదు.

మృతురాలికీ ఓటు



కొంగరవారిపల్లెకు చెందిన లక్ష్మమ్మ రెండేళ్ల క్రితం మృతి చెందారు. ఇప్పటికీ ఆమె సీరియల్ నెంబరు1068 లో ఓటరుగా ఉన్నారు.

జీరో డోరు నెంబరుతో ఓటరుగా..



దేవళంపేట పంచాయతీ 242 పోలింగ్‌స్టేషన్ ఓటర్ల జాబితాలోని సీరియల్ నెంబరు ఒకటిలో విజయ భర్త రవిగా జీరో డోర్ నెంబర్‌లో నమోదైంది. ఈ ఓటరుస్థానికంగా కాపురంలేదని, అయ్యావాండ్లపల్లి పంచాయతీ జ్యోతినగర్‌లో కాపురం ఉన్నట్లు స్థానికులు తెలిపారు. అయితే దేవళంపేట 242 పోలింగ్‌స్టేషన్ జాబితాలో ఉండటం విడ్డూరంగా ఉంది.

ఇంకా ఓటర్లుగా స్థానికేతరులు

వెంకటదాసరపల్లి పంచాయతీలోని 231 పోలింగ్‌స్టేషన్ ఆర్.కురవపల్లిలో 49 మంది స్థానికేతరుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయని టీడీపీ నాయకుడు మోహన్‌దాస్ గతంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ 49 పేర్లకు సంబంధించి ఫారం-7 ఇవ్వగా.. 38 మందిని తొలగించి.. మిగతా 11 పేర్లను అలాగే వదిలేశారని ఆయన పేర్కొన్నారు. సీరియల్ నెంబర్లు 706 యాస్మిన్, 707 నాగిరెడ్డి, 709 రఘునాథరెడ్డి, 710 హరి కిషోర్, 648 రెడ్డిశేఖర్, 678 వెంకటరమణ, 685 శారద అక్క, 690 రత్నమ్మ, 549 కిషోర్ రెడ్డి, 554 అనంతరెడ్డి, 558 నరసింహారెడ్డి పేర్లు తొలగించకపోవడంపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

టీడీపీ సానుభూతిపరుడి భూమిలో లేఅవుట్

● కక్ష సాధింపే వైసీపీ లక్ష్యమని బాధితుడి మండిపాటు

కుప్పం, జనవరి 26: ఎక్కడా స్థలమే లేనట్లు టీడీపీ సానుభూతిపరుడి భూమిని ఎంచుకున్నారు. కనీసం పంచాయతీ తీర్మానం లేకుండా జగనన్న హౌసింగ్ కాలనీకోసమంటూ చకచకా చదును చేసేశారు. ఇది తనమీద కక్షసాధింపు చర్యతో వైసీపీ నేతలు చేస్తున్న భూ ఆక్రమణ అని బాధితులు వాపోతున్నారు. ప్రాణాలైనా ఇస్తాం కానీ భూమిని వదులుకోబోమని తెగేసి చెబుతున్నారు. బాధితుడు తెలిపిన ప్రకారం.. కుప్పం మండలం కొట్టాలూరు పంచాయతీ సిద్ధప్పనూరు గ్రామానికి చెందిన మాణిక్యం అనే రైతు కుటుంబం అధీనంలో ఏళ్లతరబడి సుమారు 4 ఎకరాల భూమి ఉంది. అతడికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కొందరు అధికారులు, వైసీపీ నేతలు ఎక్స్‌కవేటర్లతో పొలంలోని చెట్లను, పొదలను తొలగించి చదును చేశారు. అది డీకేటీ భూమి కాబట్టి, స్వాధీనం చేసుకుని హౌసింగ్ కాలనీకి కేటాయించామని బదులిచ్చారు. దీనిపై బాధితుడు మాణిక్యం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ భరత్ వన్నెకుల క్షత్రియులను ఉద్ధరిస్తామని చెప్పుకుంటూ అదే కులానికి చెందిన తనపై టీడీపీ సానుభూతిపరుడన్న కారణంతో కక్ష తీర్చుకోవడం దారుణమని మండిపడ్డారు. తమకున్న ఈ భూమి ఆధారాన్నీ దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చుట్టుపక్కల అధికార పార్టీకి చెందిన డీకేటీ భూములు ఎన్నో ఉన్నాయని, వాటిని వదిలిపెట్టి మధ్యలో ఉన్న తన భూమిని ఆక్రమించుకోవడం ఏమిటని నిలదీశారు. ప్రాణాలు పోయినా భూమిని వదులుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు.



హౌసింగ్ కాలనీకోసం చదును చేసిన మాణిక్యం భూమి

26 మంది ఎంపీడీవోల బదిలీ

చిత్తూర్ కలెక్టరేట్ జనవరి 26: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మూడేళ్లకు మించి ఒకే స్థానంలో పనిచేస్తున్న ఎంపీడీవోలను బదిలీ చేస్తూ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. 65 మంది ఎంపీడీవోలలో 26 మంది బదిలీ అయ్యారు. వీరిలో 23 మందిని నెల్లూరు, ముగ్గురిని కడప జిల్లాకు బదిలీ చేశారు. నెల్లూరు జిల్లా నుంచి చిత్తూరు ఉమ్మడి జిల్లాకు 17 మంది వస్తున్నారు. బదిలీ అయిన వారిని వెంటనే రిలీవ్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నెల్లూరుకు జిల్లాకు వెళ్లే ఎంపీడీవోలు: గంగయ్య, ఎం.శంకరయ్య, జి.సుధాకర్, కె.వెంకటేశులు, ఎ.ప్రేమ్ రాజ్ కుమార్, వీఆర్ నాగరాజు, షేక్ తాజ్మహార్, కేఎన్ బాలాజీ, పి.శేషగిరిరావు, వి.అరుణ, పి.భానుమూర్తి రావు, పీఎంఆర్ ప్రభాకర్, కె.సురేష్‌బాబు, ఎస్.మనోహర్ రాజు, టి.చంద్రమౌళి, కె.శ్రీనివాసులు, ఎ.మహమ్మద్ రఫీ, పి.సాయిలహరి, కె.రామచంద్ర, ఒ.శివరాజు, డి.నీలకంఠేశ్వర రెడ్డి, లీలా మాధవి, ఎస్.అబ్దుల్ కలాం ఆజాద్ ఉన్నారు. **కడపజిల్లాకు:** ఎ.అమరనాథ్, బి.ఇందిరమ్మ, పి.సురేంద్రనాథ్ ఉన్నారు. **నెల్లూరు జిల్లా నుంచి ఉమ్మడి జిల్లాకు వచ్చే ఎంపీడీవోలు వీరే**

ఎం.బ్రహ్మయ్య, బి.సింగయ్య, ఎం.గోపి, ఇస్సాక్ ప్రవీణ్, ఎం.భాస్కర్, ఎ.మధుసూదన్ రావు, కె.నాగేంద్ర బాబు, కె.ప్రత్యూష, కె.గోవర్ధన, జి.వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వరరావు, వీవీ సూర్యసాయి, ఎం.భవాని, కె.శాలిత్, కె.వి.శివప్రసాద్, కె.సురేష్ బాబు, పి.ప్రసన్న కుమార్.

గవర్నర్ తేనేటి విందుకు కరిష్మా



పుంగనూరు రూరల్: గతేడాది పదోతరగతిలో జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించిన పుంగనూరు విద్యార్థి ఎస్.కరిష్మాను శుక్రవారం గవర్నర్ అబ్దుల్ నజీర్ అభినందించారు. పుంగనూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఈమెకు 585 మార్కులు వచ్చాయి. దీంతో రిపబ్లిక్ డే సందర్భంగా విజయవాడ రాజ్‌భవన్‌కు సాయంత్రం 4 గంటలకు హాజరు కావాలని వీరికి ఆహ్వానం వచ్చింది. ఈ మేరకు తండ్రి ఎస్.ఇంతియాజ్‌తో కలిసి ఆమె రాజ్‌భవన్‌కు వెళ్లారు. గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో తేనీటి విందులో పాల్గొనగా కరిష్మాను ఆయన అభినందించారు.

బ్యాంకు సొమ్ముతో రాజకీయ లాభం!

శ్రీకాళహస్తి, జనవరి 26 : టౌన్ బ్యాంక్ సొమ్ముతో కొనుగోలు చేసిన బహుమతులను గణతంత్ర దినోత్సవం సాక్షిగా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడేసిన వైనమిది.శ్రీకాళహస్తి టౌన్ బ్యాంకు పని వేళలను ఇటీవల మార్చారు. రోజూ రాత్రి 8గంటల వరకు, అలాగే ఆదివారం బ్యాంకు పని చేస్తుంది. శుక్రవారం సెలవు రోజుగా ప్రకటించారు.ఈ సందర్భంగా సమావేశం నిర్వహించారు. షేర్ హోల్డర్లకు, ఖాతాదారులకు క్యారియర్ బాక్సులను బ్యాంకు తరపున ప్రోత్సాహక బహుమతుల కింద అందజేశారు.బ్యాంకు సొమ్ముతో కొనుగోలు చేసిన ఆ బహుమతుల్లో 900బాక్సులను తాజాగా రాజకీయ లాభాపేక్షతో పక్కదారి మళ్లించడమే విమర్శలకు దారితీసింది. శ్రీకాళహస్తి పట్టణంలో శాంతారాం జే పవార్ కుటుంబం రాజకీయంగా బలమైనది. ఆ కుటుంబం నుంచి పురపాలక సంఘం చైర్మన్, ముక్కంటి ఆలయ చైర్మన్‌గా పలు దఫాలు ఎన్నికయ్యారు.వారికి పెద్దఎత్తున వ్యాపార సంస్థలు ఉన్నాయి. గత ఎన్నికల సమయంలో టీడీపీ నుంచి వైసీపీలో చేరాక శాంతారాం కన్నుమూయడంతో ఆ కుటుంబం రాజకీయాలకు దూరంగా ఉంది. ఈ క్రమంలో వైసీపీ ఆ కుటుంబానికి చెందిన ది స్కూల్ వేదికగా ఓటు బ్యాంకు రాజకీయం చేసిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ది స్కూల్ పాఠశాలలో శుక్రవారం జరిగిన గణతంత్ర దిన వేడుకలకు ఎమ్మెల్యే మధుసూదన రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బ్యాంకు నగదుతో కొనుగోలు చేసిన 900 క్యారియర్ బాక్సులను ది స్కూలు విద్యార్థులకు అందజేశారు.రాజకీయ కోణం లేకపోతే శ్రీకాళహస్తిలో వందలాది పాఠశాలలుండగా ది స్కూల్‌ను మాత్రమే ఎందుకు ఎన్నుకున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



ది స్కూల్ విద్యార్థులకు బహుమతులందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన రెడ్డి

పద్మశ్రీ ఆనందాచారి మూలాలు మన జిల్లావే



తిరుపతి (కల్చరల్), జనవరి 26 :తిరుపతిలోని టీటీడీకి చెందిన శ్రీవేంకటేశ్వర శిల్పకళాశాల పూర్వ విద్యార్థి ఆనందాచారి వేలుకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై కళాశాల ప్రిన్సిపాల్ కూసం వెంకటరెడ్డి హర్షం ప్రకటించారు.ఆనందాచారికి పద్మశ్రీ రావడం శిల్పకళాశాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. 2022 సెప్టెంబరులో నాలుగురోజులు తిరుపతిలో నిర్వహించిన సదస్సులో కూడా ఆనందాచారి వేలు పాల్గొన్నారని, తన అనుభవాలను కళాశాల విద్యార్థులతో పంచుకున్నారని గుర్తు చేసుకున్నారు.చిత్తూరు జిల్లా వెన్నంపల్లిలో 1952లో జన్మించిన ఆనందాచారి 1980లో దేవదాయ శాఖలో సహాయ స్థపతిగా చేరి అన్నవరం, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి ఆలయాల్లో విధులు నిర్వహించారు. 2010లో పదవీ విరమణ చేసిన తరువాత ప్రస్తుతం శ్రీశైల దేవస్థానం స్థపతిగా ఉన్నారు. తెలంగాణలోని యాదాద్రి ఆలయం పునర్నిర్మాణంలో ప్రధాన స్థపతిగా సేవలందించారు. ఈయన ప్రతిభను గుర్తించిన పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం 2017లో ఆలయ శిల్పకళా విభాగంలో ప్రతిభాపురస్కారంతో గౌరవించింది.

కంటైనర్ బోల్తా : ఏడు బర్రెల మృతి

విజయపురం, జనవరి 26: విజయపురం మండలంలోని ఆమగుంట పవర్‌ప్లాంటు వద్ద కంటైనర్ బోల్తాపడటంతో ఏడు బర్రెలు మృతి చెందాయి. ఈ సంఘటన గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నాయుడుపేట నుంచి సుమారు రూ.20 లక్షల విలువ చేసే 30 బర్రెలను కంటైనర్‌లో తమిళనాడు షోలింగర్ సమీపంలోని నెమ్మలికి విక్రయానికి తరలిస్తున్నారు. ఆమగుంట వద్దకొచ్చేసరికి తిరుత్తణి వైపు నుంచి ఓ కారు అడ్డుగా రావడంతో కంటైనర్ అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో ఏడు బర్రెలు మృతి చెందాయి. ఈ కళేబరాలకు పశువైద్యాధికారి పోస్టుమార్టం నిర్వహించారు. మిగిలిన బర్రెలను గోసంరక్షణ కేంద్రానికి తరలిస్తున్నట్టు సీఐ శ్రీనివాసంతి తెలిపారు.

ఎక్సైజ్ సీఐల బదిలీ

చిత్తూరు సిటీ, జనవరి 26: జిల్లాలో ఎక్సైజ్ సీఐలను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. చిత్తూరు విజిలెన్స్ ఏసీ సత్యనారాయణ ప్రొద్దుటూరు ఐఎంఎఫ్ఎల్ డిపోకు, చిత్తూరు ఎసీ వింగ్ సీఐ వీరారెడ్డి నంద్యాల ఆర్ఎంవో ఐఎంఎఫ్ఎల్ డిపోకు, చిత్తూరు ఏపీఎస్‌బీసీఎల్ సీఐ లక్ష్మణరావు డిస్టలరీ వింగ్‌కు, చిత్తూరు ఏపీఎస్‌బీసీఎల్ డిపో సీఐ లావణ్య డిస్టలరీ వింగ్‌కు, అనంతపురం ఏసీ విజిలెన్స్ అన్నపూర్ణ చిత్తూరుకు, అనంతపురం ఏపీఎస్‌బీసీఎల్ ఐఎంఎల్ సీఐ గురుమూర్తి రెడ్డి చిత్తూరు ఆర్ఎంవోగా, కడప ఏపీఎస్‌బీసీఎల్ విజిలెన్స్ ఏసీ సరళాదేవి చిత్తూరు విజిలెన్స్ ఏసీగా, చిత్తూరు ఎంటీడీఎల్ సీఐ గౌరి డిస్టలరీ వింగ్‌కు, కడప ఈగల్ డిస్టలరీ వింగ్ సీఐ నీరజ డిస్టలరీ వింగ్‌కు బదిలీ అయ్యారు.

నేదురుమల్లికి టికెట్ ఇస్తే పనిచేయం!

విజయసాయిరెడ్డికి తేల్చి చెప్పిన వెంకటగిరి వైసీపీ నేతలు - కొడుకును వ్యతిరేకిస్తున్న వారికి మాజీ మంత్రి రాజ్యలక్ష్మి బుజ్జగింపులు

తిరుపతి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇస్తే తాము పనిచేసేది లేదని వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ నేతలు ఎంపీ విజయసాయిరెడ్డికి తేల్చి చెప్పేశారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి విజయానికి పనిచేయాల్సిందేనని, లేదంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని ఆయన చేసిన హెచ్చరికలను వారు ఏమాత్రం ఖాతరు చేయలేదని సమాచారం.విశ్వసనీయ సమాచారం మేరకు ఈనెల 25న గురువారం వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన సుమారు 30మంది ముఖ్య నాయకులను తాడేపల్లికి ఆహ్వానించారు.వెంకటగిరి వైసీపీ కన్వీనర్ ఢిల్లీబాబు, ఎంపీపీ తనుజారెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్, జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, బాలాయపల్లి ఎంపీపీ విజయభాస్కర రెడ్డి, వెంకటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర రావు, రాపూరు ఎంపీపీ ప్రసన్న, జడ్పీ వైస్ చైర్మన్ ప్రసూన, పెంచలకోన మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, రమణారెడ్డి, కలువాయి జడ్పీటీసీ అనిల్‌రెడ్డి, తదితరులతో పాటు సైదాపురానికి చెందిన నాయకులు విజయసాయిని కలిశారు.సమావేశంలో రాంకుమార్ ముందు మాట్లాడటానికి నాయకులు ఇష్టపడకపోవడంతో ఆయన్ను మరో గదిలోకి పంపి విజయసాయి ఒక్కరే వారితో మాట్లాడారు.వెంకటగిరి వైసీపీ అభ్యర్థిగా రామ్‌కుమార్‌రెడ్డిని అధినేత జగన్ ఖరారు చేశారని, ఆయన గెలుపుకోసం అందరూ కృషి చేయాలని ఆయన వారిని కోరారు.అయితే వారిలో అత్యధికశాతం మంది నాయకులు తామంతా ఆనం వర్గమనే ఉద్దేశంతో రాంకుమార్‌రెడ్డి పక్కన పెట్టేశారని, ఏమాత్రం విలువ ఇవ్వడం లేదని వాపోయారు. ఆయన అభ్యర్థి అయితే తాము ఏమాత్రం సహకరించమని, అభ్యర్థిని మారిస్తేనే పని చేస్తామని స్పష్టం చేసినట్లు తెలిసింది.రామ్‌కుమార్‌రెడ్డిని జగన్ ఖరారు చేసేశారని, ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని విజయసాయి హెచ్చరించారు. అయినా వెంకటగిరి నుంచీ వెళ్ళిన నాయకులెవరూ ఖాతరు చేయలేదు. దీంతో ఖంగుతిన్న విజయసాయి ఓ మెట్టు దిగి వారి ఫిర్యాదులను అధినేత దృష్టికి తీసుకెళతానని హామీ ఇస్తూ ఓ పది రోజుల్లో తానే వెంకటగిరి వచ్చి అందరితో చర్చిస్తానని అనునయించి పంపించారు.దీంతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అభ్యర్థిత్వం విషయంలో అధిష్ఠానం పునరాలోచనలో పడిందన్న ప్రచారం నియోజకవర్గంలో పెద్దఎత్తున మొదలైంది. కాగా నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తనను వ్యతిరేకిస్తున్న నాయకుల జాబితా అందజేసి వారిని పిలిపించి సర్దుబాటు చేయాల్సిందిగా అభ్యర్థించినందునే విజయసాయిరెడ్డి వెంకటగిరి నియోజకవర్గం నుంచీ జాబితాలోని నాయకులను పిలిపించినట్టు సమాచారం. తాను నేరుగా కలసి అభ్యర్థించకుండా అధిష్ఠానం ద్వారా ఒత్తిడితో తనకు అనుకూలంగా మార్చుకోవాలని రామ్‌కుమార్ రెడ్డి యత్నించడంతోనే మొత్తం కథంతా అడ్డం తిరిగిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఆయన్ను వ్యతిరేకిస్తున్న నాయకులను బుజ్జగించడానికి ఆయన తల్లి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి రంగంలోకి దిగారు. వెంకటగిరి నియోజకవర్గ ప్రజల్లో ఇప్పటికీ ఆమె పట్ల ఆదరాభిమానాలు, గౌరవం వున్నాయి. దాంతో ఆమె గత మంగళవారం నుంచీ వెంకటగిరిలో మకాం వేసి రామ్‌కుమార్‌ను వ్యతిరేకిస్తున్న వారిని తన నివాసానికి ఆహ్వానించి మాట్లాడుతున్నారు. మరికొందరి ఇండ్లకు ఆమే వెళుతున్నారు. ఈసారికి ఎన్నికల్లో తన తనయుడికి మద్దతివ్వాలని అభ్యర్థిస్తున్నారు. అయితే ఏకంగా అధినేత దూత అయిన విజయసాయిరెడ్డి ఎదుటే తాము పని చేసేది లేదని తేల్చి చెప్పేసిన వైసీపీ నాయకులు రాజ్యలక్ష్మి బుజ్జగింపులకు మెత్తబడతారా అన్నది అనుమానంగానే వుంది. మొత్తంమీద వెంకటగిరిలో టికెట్ విషయమై వైసీపీ అధిష్ఠానం పునరాలోచనలో పడిందన్న ప్రచారం మాత్రం నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది.



విజయసాయిరెడ్డితో సమావేశమైన వైసీపీ నేతలు

వరుస దొంగతనాలతో జనం బెంబేలు

పోలీసులు పట్టించుకోవడం లేదంటున్న యాదమరి మండల వాసుల ఆవేదన

యాదమరి, జనవరి 26: వరుస దొంగతనాలతో జనం బెంబేలెత్తుతున్నారు. అయినా పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదని యాదమరి మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాదమరి పోలీసుస్టేషన్‌కు పర్లాంగు దూరంలో ప్రతి బుధవారం సంత జరుగుతుంది. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా సమీపంలో ఉన్న తమిళనాడులోని పరదరామి నుంచి కూడా కూరగాయలు, ఆవులను తీసుకొచ్చి అమ్ముతుంటారు. ఈ సంతకు దాదాపు ఐదువేల మంది వచ్చి వెళుతుంటారు. ఈ సందర్భంగా ఇక్కడికొచ్చే వారి సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనాలు నెలలో రెండుసార్లయినా చోరీకి గురవుతున్నాయి. వీటితోపాటు మండలంలో వ్యవసాయ పొలాల వద్ద ఇళ్లు కట్టుకుని ఉన్నవారి ద్విచక్ర వాహనాలు, ఆవులనూ వరుసపెట్టి ఎత్తుకెళ్లి పోతున్నారు. తాజాగా యాదమరికి చెందిన శిల్పి నాగరాజు అనే వ్యక్తి మండలంలోని రాచూరు వద్ద నాంచారమ్మ ఆలయ పనులు చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఆయన పల్సర్ బైక్‌ను ఈనెల 23వ తేదీన తీసుకెళ్లిపోయారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. దాంతో ఆయనే సీసీ పుటేజీని సంపాదించి, పోలీసులకు చూపించినా స్పందన లేదని వాపోయారు. ఇకనైనా ఈ వరుస చోరీలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.